


**సాయుధపోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 08 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06

# సాగర్ 14గేట్లు ఓపెన్



ప్రాజెక్టుకు పెరిగిన వరద... దిగువకు నీటి విడుదల...

**ప్రజాపక్షం/నందికొండ:** ఐదు రోజుల విరామం తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ముచ్చటగా మూడోసారి తెరుచుకున్నాయి.గత బుధవారం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం 585.20 అడుగులుగా ఉండి 50 వే ల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వద్ద ప్రాజెక్టు అధికారులు గేట్లను మూసివేశారు అయితే అప్పటి నుండి శనివారం రాత్రి వరకు వేలల్లో కొనసాగిన ఇన్ ఫ్లో ఒకేసారి లక్ష కు పైన క్యూసెక్కులకు పెరగడం అదే సమయంలో ప్రాజెక్టు నీటిమట్టం కూడా గరిష్ట సాయికి చేరుకోవటంతో వెంటనే మొదట 2గేట్లను తరువా త 8 గేట్లను ఆ తరువాత 10 గేట్లను,సాయంత్రం 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 112966 క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా అవుట్ ఫ్లోగా దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే ఈ సీజన్ స్వల్ప వ్యవధిలోనే ప్రాజెక్టు గేట్లు తెరుచుకోవడం ఇది మూడవసారి కావటం గమనార్హం.

**రిజర్వాయర్ సమాచారం** : నాగార్జునసాగర్ పూర్తిస్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు గాను ఆదివారం సాయంత్రానికి589.70 అడుగులుగా ఉంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టిఎంసిలకు311.1486 టిఎంసిలుగా ఉన్నది. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 33820 క్యూసెక్కులు కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 8454 క్యూసెక్కులు ఎస్ఎల్‌బిసి ఎఎంఆర్‌పి ద్వారా 2400 క్యూసెక్కులు లోలెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో గా వస్తున్న 167440 క్యూసెక్కుల నీటిని అంతే మొత్తాన్ని అవుట్ ఫ్లో గా దిగువకు విడుదల చేస్తున్నారు.



**సాగర్ లో పర్యాటకుల సందడే..సందడి**

ఐదు రోజుల విరామం తర్వాత ప్రాజెక్టు గేట్లు మళ్లీ తెరుచుకోవడంతో ఆదివారం సాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది వరసగా సెలవులు రావడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరెందుకు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారం పర్యాటకులు బారులు తీరారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి వచ్చారు సాగర్ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో విద్యార్థులుపర్యాటకులు తరలి వచ్చారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల జలపాతం, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు.

# మట్టి మనుషులు చేసిన పోరాటమే సాయుధ పోరాటం

**11నుండి 17వరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

**11న సాయుధ పోరాట చరిత్ర గలిగిన గుండ్రాంపల్లి అమరవీరుల స్థూపం నుండి వారోత్సవాలు ప్రారంభం**

**నల్లగొండలో10న సురవరం సంస్మరణ సభ : సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి**




**ప్రజాపక్షం/నల్లగొండ** : భూమికోసం,భుక్తి కోసం దొరలు, భూసాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా బిజెపి చరిత్రను వక్రీకరించే ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో మాగ్ధుమ్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం తెలంగాణ అగ్నికణంగా మారిందని అన్నారు. ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణంతో చేయడం జరిగిందన్నారు.అదేవిదంగా దొరలు,భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మట్టి మనుషులు చేసిన మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమర వీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుంచి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా సాయుధ పోరాట చరిత్ర గలిగిన చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో 11వ తేదిన అమరవీరుల స్థూపం వద్ద సాయుధ పోరాటం వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొత్తగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి,గురిజ రామచంద్రం,బంటు వెంకటేశ్వర్లు బొల్గురినరసింహ, వెంకటేశ్వర్లు, ఆర్ అంజ చారి పాల్గొన్నారు.

**10న సురవరం సంస్మరణ సభ**

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ ఈనెల 10న నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లోగల జిఎల్ గార్డెన్ లోనిర్వహించడంజరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం తెలిపారు.ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథులు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట రెడి,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరా రెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు,తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్‌కె.శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎంఎల్ఎ పల్లా వెంకట రెడ్డి,సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు.కావున సంస్మరణ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఆత్మ రక్షణలో కరాటే కీలకపాత్ర

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఆత్మ రక్షణలో కరాటే చాలా కీలక పాత్ర వహిస్తుందని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి,ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ పుల్లారావు అన్నారు.నాగార్జున కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర కాలనీలోని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి ,డాక్టర్ పుల్లారావు గారు విచ్చేసి పిల్లలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే జిల్లా అధ్యక్షులు నగేష్ ,సెక్రటరీ నాగార్జున, మాస్టర్ సోములు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు దక్కించుకున్న నర్ర బాలు

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం కమలాపూర్ వినాయక ఆలయం వద్ద టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు రేఖ దంపతులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని పాట ద్వారా రూ. 33,500లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులను దిగ్విజయంగా నిర్వహించిన కమిటి సభ్యులకు అభినందనలు తెలిపి, స్వామివారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు పల్లపు వెంకన్న, అనిల్, కిరణ్, కిషోర్, ప్రసాద్, అభి, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నేడు చండూరు మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/చండూరు:** నేడు సిపిఐ చండూరు మండల కౌన్సిల్ సమావేశం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో నేడు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ,ఎంఎల్సి నెల్లికంటి సత్యం , జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య పాల్గొంటున్నందున సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులందరూ సకాలంలో తప్పకుండా హాజరు కావాలని సతీష్ కుమార్ కారారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితమే వ్యక్తిగత జీవిత, ఆరోగ్య భీమాలపై ప్రభుత్వం జిఎస్టి రద్దు చేసిందని ఆ యూనియన్ డివిజన్ కార్యదర్శి డి.రఘు అన్నారు. ఆదివారం కోదాడ ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన కోదాడ, సూర్యాపేట బ్రాంచిల యూనియన్ సంయుక్త సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంస్థలో నూతన ఉద్యోగాల నియమకాలను వెంటనే చేపట్టడంతో పాటు 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.బాలస్వామి, డివిజన్ నాయకులు జావీద్, కోదాడ, సూర్యాపేట బ్రాంచ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు విజయ శంకర్, కన్నయ్య, మోషన్, సింగ్, ప్రభాకర్,సువర్ణ రాణి, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జిల్లా సదస్సు జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలు సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యుడు బోలగాని జయరాములు పిలుపు నిచ్చారు. ఆయన ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో పట్టణ కమిటీ సమావేశం బండెల పోశయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వడ్డబోయిన మహేందర్, సిహెచ్ రోమన్, దూడల శ్రీను, కాంబోజు రాజయ్య, బోలగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత ఆరు నెలలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి జీతాలు చెల్లించి ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ తక్కువ జీతంతో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు కూడా ఆరు నెలలుగా జీతాలు ఆపితే వారి కనీస అవసరాలు ఎలా తీరుతాయని అన్నారు. పేద, మధ్య తరగతి, సామాన్య కుటుంబాలకు చెందిన వారే ఎక్కువగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరుతారని, వారిని ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు.

## పాఠశాలకు ఉద్యోగుల చేయూత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ప్రాథమిక పాఠశాల లక్ష్మి దేవికాల్వలో లక్ష్మీ దేవికాల్వ ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలో రెండు లక్షల వ్యయంతో స్టేజి నిర్మాణం చేసినటువంటి స్టేజి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్డగూడూరు స్కూల్ కాంప్లెక్స్ ఎచ్ఎం పి.వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావటానికి ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని ఆ బాధ్యతను లక్ష్మి దేవికాల్వ ఉద్యోగ సంఘం నిర్వహిస్తుందని అభిప్రాయ పడుతూ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాన్ని భవిష్యత్‌లో కూడా కొనసాగించాలని అధికారిగా మా సహకారం ఉంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానకి లక్ష్మి దేవికాల్వ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బండి వినయ్ కుమార్ అద్యక్షత వహించారు. పాఠశాల లో1. ఒక విద్యావలేంటర్ నియామక . 2. పాఠశాలకీ రంగులు వేయడం 3. స్టేజి నిర్మాణం 4. పాఠశాల నేమ్ బోర్డు 5.పాఠశాల గోడల పై మహనీయుల చిత్ర పటాలు, పాఠ్యాంశాల చిత్ర పటాలు వేయించారు. 6.విద్యార్థులకి టై & బెల్ట్ మరియు ఐడి కార్డులు ఇవ్వటం, ఆనవాయితీగా ప్రతి సంవత్సరం 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా మార్కులు పొందిన విద్యార్థులకి మెడల్స్ నగదు బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు ఎల్ఈఏ గౌరవాధ్యక్షులు ఎస్.కె అబ్బాస్ అలీ, ఎల్ఈఏ ప్రధాన కార్యదర్శి కంచుగట్ల కృష్ణయ్య, ఎల్ఈఏ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏకం యూఎస్ఏ ఆర్థిక సహాయంతో మిర్యాలగూడ రోటరీ క్లబ్, ఖమ్మం రోటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ఆదివారం 110 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ మాట్లాడుతూ జూలైలో కృత్రిమ పాదాల సైజుల ఎంపిక శిబిరంలో పాల్గొన్న దివ్యాంగుల్లో 110 మంది సైజులను సేకరించి వారికి కృత్రిమ కాళ్లను అందించడం జరిగిందన్నారు. ఏకం యుఎస్ఏ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని 1981 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.3.50కోట్లతో 13,500 మంది దివ్యాంగులు లబ్ధిపొందారని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రోటరీ ట్రస్ట్ అధ్యక్షుడు సాంబశివరావు, ఖమ్మం క్లబ్ అధ్యక్షుడు వి.రామారావు, మిర్యాలగూడ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రోగ్రాం ఛైర్మన్ రేపాల అంతయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దయాకర్, రంగాహరినాద్, క్లబ్ సెక్రటరీ రేపాల వాసవి, క్లబ్ సభ్యులు మంచుకొండ వెంకటేశ్వర్లు, కుక్కడపు రామ్మూర్తి, మాశెట్టి సుదర్శన్, రేపాల వీరయ్య, చిల్లంచర్ల రామారావు, గంధం శ్రీనివాస్, మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కోశాధికారి చిల్లంచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం మహాసభ కరపత్రం విడుదల



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 14న మండలంలోని బోగారం గ్రామంలో జరిగే తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల మహాసభ కరపత్రాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త కునూరు సాయికుమార్ గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకుడు కూనూరు మల్లేశంలు మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీ లిక్కర్, శీతల పానియాల ఉత్పత్తుల ధాటికి కల్లు అమ్మకాలు పడిపోయాయని, ఫలితంగా వృత్తిలో ఉపాది దొరకక బతుకుదెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు గీత కార్మికలు వలసబాట పడుతున్నారని అన్నారు. మరో పక్క వృత్తిలో ప్రమాదాలు జరిగి వేలాది మంది గీత కార్మికులు వికలాంగులుగా మారుతున్నారని, మరికొందరు చనిపోతున్నారని అన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి గ్రామానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, వృత్తిని ఆధునీకరించాలని, నిరుద్యోగులకు షరతులు లేకుండా ఉపాది కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో ఉన్న కల్లు గీత కార్మికులను రాజకీయాలకు అతీతంగా సమీకరించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బోలగోని జయరాములు, జిల్లా అధ్యక్షుడు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కోశాధికారి మునికుంట్ల లెనిన్, అంతటి దశరద్, చెరుకు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు మంచిపేరు తీసుకరావాలి



**ప్రజాపక్షం/కోదాడ:** యువత కబడ్డీ క్రీడారంగంలో సూర్యాపేట జిల్లాకు మంచిపేరు తీసుకరావాలని గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు పందిరి నాగిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు కబడ్డీలో మంచిగా రాణించి జాతీయస్థాయిలో సూర్యాపేట జిల్లా నుండి వెళ్లాలని అన్నారు. చిన్నతనం నుండే కబడ్డీపై ఆసక్తి కనబర్చాలని, అందుకు వ్యాయమ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, సెక్రటరీ నామ నర్సింహారావు, విశ్రాంత పిడి వేనేపల్లి శ్రీనివాసరావు, వ్యాయమ ఉపాధ్యాయులు మంగయ్య, ఎస్ఎస్‌రావు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు రాంకోటి పాల్గొన్నారు.



## పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పనులను ఆయా శాఖల అధికారులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రిసిటి, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పలు శాఖల పనులపై రివ్యూ తీసుకోని వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ అధికారుల బాధ్యత చాలా ప్రధానమైందన్నారు. అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పలుశాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముస్లీం మైనార్టీల అభ్యున్నతికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని, అందుకు ప్రతి ఒక్క ముస్లీం సోదరుడు అంకిత భావంతో కృషి చేయాలని అమీర్‌షరీఫ్, అన్వర్, మన్నాన్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుమల టౌన్‌షిప్‌లో వేములపల్లి గ్రామ మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారందరు ఒకేచోట కలుసుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతో దోహదపడిందన్నారు. అనంతరం ముస్లీం పెద్దలను, సంఘ సేవకులైన మునీర్, రషీద్, జావిద్, జలాల్, రావుఫ్, కలీంసాబ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రహీం, ఇమామ్, అబ్రార్, షౌకత్, హమీద్, సత్తార్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం)లో చేరికలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మి దేవికాల్వ గ్రామంలో 20 కుటుంబాలు సిపిఐ(ఎం)లో చేరడం జరిగింది. అదేవిధంగా నూతనంగా గ్రామ శాఖను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. లక్ష్మి దేవికాల్వ గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శిగా ఎక్కిగ్రీవంగా బండి నరసింహాస్వామిని ఎన్నుకున్నారు. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు అయిన కూడా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, సీపీఎం అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, సీపీఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు ఉన్నారు.

రోడ్డును కప్పేసిన ఇసుకతో ప్రమాదాలు



# రోడ్డును కప్పేసిన ఇసుకతో ప్రమాదాలు

### పట్టించుకోని హైవే అధికారులు

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిని ఇసుక కప్పేయడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా చిట్యాల వట్టిమర్తి గ్రామం మధ్య గల దాబా హోటళ్ల దగ్గర ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. ఈ హోటళ్ల దగ్గర భోజనాలు, విశ్రాంతి కోసం పెద్ద సంఖ్యలో వాహనాలు ఆగుతున్న నేపథ్యంలో సహజంగా రోడ్డుపై ఇసుక మేటవేస్తుంది.

## యూరియా కొరత నివారించాలి



**ప్రజాపక్షం/గుండాల;** యూరియా కొరతను నివారించి తక్షణమే పంటలకు సరిపడా యూరియాను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో గుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రైతులకు సరిపడా యూరియా అందించాలని ధర్నా నిర్వహించి సీఈవో ఏలె నాగయ్యకు వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు, మండల కమిటి సభ్యులు ఖలీల్, లింగయ్య, సోమయ్య, రైతులు పాల్గొన్నారు.

## విరాళం అందజేసిన వాకిటి



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.5000 విరాళాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు. మైసొల్ల ప్రవీణ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.76,400 పలికిన ఆకుతోటపల్లి గణేష్ లడ్డు

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో రూ. 76,400లకు గ్రామానికి చెందిన ఉప్పుగంటి శ్రీనివాస్‌రావు దక్కించుకున్నారు. కలషం, శాల్వాను రూ. 20వేలకు పి. వెంకటేశ్వర్‌రావు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆదివారం అంజనాపురికాలనీ సమీపంలో ఆదిత్య ట్రాక్టర్ గ్యారెజ్‌లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా కుంచారపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పల్స మహేష్, కోశాధికారిగా వాసంశెట్టి అనిల్‌కుమార్, గౌరవ సలహాదారులుగా అనుముల పుల్లయ్య చారి, సుంకు కృష్ణ, షేఖ్ ఖాజామియా, భూక్య శంకర్, సహాయ కార్యదర్శిగా నిమ్మనగోటి లక్ష్మణ్, ఆర్గనైజర్స్ బండారు చంద్రారెడ్డి, సోమగాని లక్ష్మయ్య, గరిగంటి లక్ష్మణ్, గొడుగు మహేందర్‌లను నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులు అంతా ఒకరు ఎక్కువ తక్కువ అని కాకుండా అందరూ సమానంగా పనిచేయాలని కోరారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన ట్రాక్టర్ మెకానిక్ ఆకుల రవి కుటుంబానికి రూ.25వేలు, విధి నిర్వహణలో ట్రాక్టర్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ గాయపడిన బాబుకు రూ.25వేలు అందించారు.

# రామన్నపేటలో విజ్ఞాన హరివిల్లు కార్యక్రమం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బాలల కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన హరివిల్లు ఆటల పోటీలు కార్యక్రమం సామాజిక కార్యకర్త మునికుంట్ల లెనిన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు రచయిత పాల్వంచ హరికిషన్, ప్రజానాట్యమండలి జిల్లా కళాకారులు కందుల హనుమంతులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, నేడు ఉన్నత స్థితికి ఎదగాలంటే ముఖ్యమైన ఆధారం చదువు అని, చదువుతోపాటు ఆటపాటలు మరింతగా తోడ్పడుతాయని, సృజనాత్మకతను వెలికితీస్తాయని వారు అన్నారు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చి సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ మానసిక ఒత్తిళ్లకు లోనవుతారని, సెల్‌ఫోన్‌లో ఆడే ఆటలకు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు బాలల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందించాలన్నారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు గొరిగె సోములు, గాదె నరేందర్, అప్పం సంతోష్, విద్యార్థి సంఘం నాయకులు పుట్టల ఉదయ్, మహిళా నాయకురాలు మునికుంట్ల రాణి, బాలల కమిటీ సభ్యులు మునికుంట్ల జోష్నిక, అప్పం తనుశ్రీ, మామిడి కీర్తన, పల్లె ధీరజ్, ఉట్కూరి విహాన్‌వర్మ, సమంత, ఆరాధ్య, మణికుంట్ల హిమజై, అరుణ్‌దేష్, అనన్య, హర్షిణి, రిత్విక, మృదుల, విశ్వచైతన్య పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్ ఎదుట బిఆర్‌ఎస్ శ్రేణుల ధర్నా



**ప్రజాపక్షం/చివ్వెంల** : బిఆర్‌ఎస్ నాయకుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భాషామియాను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడంతో ఆదివారం ఆ వార్డు ప్రజలు అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. దాదాపు 5వందల మంది కార్యకర్తలు భాషామియాను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని చిల్లర పంచాయితీలో ఓ తాగుబోతు ఇచ్చిన ఫిర్యాదుతో అర్థరాత్రి అరెస్టు చేయడంపై మండిపడ్డారు. వార్డు ప్రజల ఆందోళనకు తోడు నియోజక వర్గంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం తరలివచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యులు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌తోపాటు మరికొంత మంది నాయకులు స్టేషన్ వద్దకు తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్‌తో మంతనాలు జరిపి విడుదల చేయాలని కోరారు. భాషామియాపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను విడుదల చేయడంతో ఆందోళనకారులు శాంతించారు.

# ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/చింతపల్లి** : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఉదయం హాజరు నమోదు చేసుకొని తదనంతరం ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలకు డుమ్మాకొట్టి, ఓ ఉపాధ్యాయురాలి సన్మాన కార్యక్రమానికి హాజరయిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, ఆనంద్‌బాబు అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు విధులు నిర్వర్తిస్తున్నారు. మండలంలో ఓ ఉపాధ్యాయులరాలికి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడంతో ఈ ఆరుగురు ఉపాధ్యాయులు ఉదయం హాజరు వేసుకొని, తదనంతరం పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకుండా, విద్యార్థులను వదిలి ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులరాలి సన్మాన కార్యక్రమానికి వెళ్ళినట్లు వారు ఆరోపించారు. పనిగంటలలో పాఠశాలలో మాత్రమే ఉండాలి కానీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడి అనుమతి గానీ, మండల విద్యాధికారి అనుమతి గానీ లేకుండా విద్యార్థులను వదిలి సొంత పనులపై బయటకు వెళ్ళిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖధికారులను వారు కోరారు.



## డెంగ్యూతో బుజ్జమ్మ మృతి..

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వడాయిగూడెం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం డెంగ్యూ వ్యాధితో బాధపడుతుండటంతో ఆస్పత్రిలో చేర్పించగా, ప్లేట్లెట్స్ తగ్గాయని హైదరాబాదులో ప్రవేట్ ఆసుపత్రికి తీసుకుపోయారు. పరిస్థితి విషమించి చనిపోయిందని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా బాధిత కుటుంబాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, గుండు ముత్తయ్య గౌడ్, శెట్టి శ్రీకాంత్, యాదగిరి, చంద్రయ్య, పలువురు నాయకులు పరామర్శించారు.

## సాగర్‌లో రికార్డ్ ధర పలికిన లడ్డు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని క్రాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 23వ వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆదివారం 101 కేజీల వినాయకుడి లడ్డు వేలం పాట నిర్వహించారు వినాయకుడు లడ్డూకు ఎంతో ప్రాధాన్యం ఉండటంతో లడ్డూను దక్కించుకోవడానికి ఎంతోమంది భక్తులు పోటీపడ్డారు. గతంలో లాగే ఈ ఏడాది కూడా లడ్డూ వేలం పాట ఎంతో ఉత్కంఠగా కొనసాగి చివరికి 2 లక్షల 30 వేల ధర పలికింది. రికార్డు స్థాయిలో ధర పలికిన ఈ లడ్డూను ఫోటోగ్రఫీ దిగ్గజం స్థానిక దివ్య డిజిటల్ స్టూడియో అధినేత ఎర్ర బోయిన సురేష్ 2 లక్షల 30 వేలకు ఈ లడ్డును కైవసం చేసుకున్నారు.

## చింతోజు సాహిత్య సేవ ప్రశంసనీయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం పొందిన డాక్టర్ చింతోజు మల్లికార్జున్ సాహిత్య సేవ ప్రశంసనీయమైనదని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన చింతోజు మల్లికార్జున్ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిలివేరు సాహితీ కళా పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సాహిత్యంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సాహితీవేత్తలను ప్రభుత్వం గుర్తించి గౌరవించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు లింగమూర్తి, సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్ డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఉనికి సామాజిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, డాక్టర్ నరసింహ చారి, నిమ్మల భీమార్జున్ రెడ్డి, ఎం నరసింహ,ఎర్ర దేవదానం,కోమటి మధుసూదన్, వల్లాల అచ్చయ్య,పరంధాం నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# మహనీయుడు తూము ప్రకాశరావు

-ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
-విజయవంతంగా బత్తినేని వైద్యక్యాంపులు
-60వ క్యాంప్‌లో ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ బత్తినేని రాకేష్












**ప్రజాపక్షం/బోనకల్‌:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన మహనీయుడు తూము ప్రకాశరావు అని బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ బత్తినేని రాకేష్‌లు కొనియాడారు. మండల కేంద్రం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రతి నెల మొదటి ఆదివారం అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 60 బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ముందుగా ఐదేళ్లు(60వ క్యాంపు) పురస్కరించుకొని అఖిల పక్ష నాయకులతో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ 60వ క్యాంపుకు ముఖ్య అతిథులుగా హాజరైన బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్‌లు మాట్లాడుతూ పేదలకు, దళితు లకు భూములు దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాల్లో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టు అయిన ప్రకాశరావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటుపడే వారిని ప్రజలు ఎన్నటి మరిచిపోరని అందుకు ప్రకాశరావు జీవితమే నిదర్శ మని అన్నారు. తూము ప్రకాశరావు ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని త్యాగం చేశారని, అందుకే ఇప్పటికీ ఆయన పేరు మీదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. క్యాంపులకు ఆర్థిక సహకారం అందిస్తున్నది తామేనప్పటికీ, నిర్విరామంగా క్యాంపును నడిపించే క్యాంపు నిర్వాహణ కమిటీని ఈ సందర్భంగా అభి నందించారు. అఖిల పక్ష నాయకులు క్యాంపును ఉద్దేశించి మాట్లా డుతూ మండల ప్రజలు సుదూర ప్రాంతాలకు బిపి, షుగర్, కంటి సంబంధిత ఇబ్బందులకు వెళ్లకుండా ప్రతినెల నిపుణులైన వైద్యులతో వైద్యసేవలందిస్తున్న బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్‌ను అభినందించారు. సొంత ఊరికి సదృద్దేశ్యంతో విద్య, వైద్య, మౌళిక వసతులు కల్పిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బత్తినేని నాగప్రసాదరావుకు, వారి కుమారులు ప్రముఖ ఎన్‌ఆర్‌ఐలు బత్తినేని ప్రకాశ్, బత్తినేని రాకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు టి పవన్‌కుమార్ 100 పేషంట్లకు వైద్యసేవలందించగా, ఆర్‌ఎంపిడబ్ల్యూఏటిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, క్యాంపు సహాయకులు ఆకెన పవన్, యంగల గిరిలు క్యాంపును నిర్వహించారు. అనంతరం పేషం ట్లకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్, తూము రోషన్‌కుమార్‌ల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, క్యాంపు వైద్యులు, క్యాంపు నిర్వహణ కమిటీ సభ్యులు బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని రాకేష్‌లకు పూలమాలలు వేసి, శాలువాలను కప్పి ఘన సన్మానం చేశారు. వీరితో పాటు ప్రముఖ బిపి,షుగర్, జనరల్ వైద్యులు టి పవన్‌కుమార్, క్యాంపు నిర్వాహకులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలను శాలువాలతో చిరుసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాం జనేయులు, మధిర ఆత్మకమిటీ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్‌రావు, కాంగ్రెస్ మండల నాయ కులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, టిడిపి మండల నాయకులు నంద మూరి సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు చేబ్రోలు వెంకటే శ్వర్లు, పారా ప్రసాద్, మైనేని రవికుమార్, మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ హాస్సన్, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, షేక్ నజీరు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందుకే లేనిపోని విమర్శలు చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. ఆది వారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం కూలి పోతే మల్లన్న సాగర్‌లో నీళ్లు ఎక్కడివని, హైదరాబాద్‌కు తాగునీరు ఎక్క డిదని ప్రశ్నించారు. కేసిఆర్ ఉద్యమ నాయకునిగా తెలంగాణ సాధిం చిన వ్యక్తిగా ఒక యజ్ఞంలా కృష్ణా, గోదావరి నీళ్లను తెలంగాణ పంట పొలాలకు మళ్లించేందుకు కృషి చేశారన్నారు. అందులో భాగంగా పుట్టిందే కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. ఆనాడు తలాపున గోదావరి నది పారుతున్నప్పటికీ తాగడానికి కూడా నీళ్లు లేని దుస్థితి ఉందన్నారు. ప్రాణహిత గోదావరిని ఒడిసిపట్టి కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందిం చడం జరిగిందన్నారు. మేడిగడ్డ దగ్గర రెండు ఫిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరమే కుంగిందని కాంగ్రెస్ నాయ కులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మిస్తే కేసిఆర్ గొలుసుకట్టు రిజర్వాయ ర్‌ను నిర్మించారన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రులు విమర్శలు చేస్తున్నార న్నారు. కేసిఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం సీతారామ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ మూడేళ్లలోనైనా జిల్లాలోని మంత్రులు సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఖమ్మంజిల్లా ప్రజలకు నీటిని అందించాలన్నారు. లేనిపోని అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు పన్నుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షుల పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, మందడపు శంకర్‌రావు, పగ డాల నరేందర్, కొండలరావు, మురళీకృష్ణ, మహ్మద్ రఫీ, గోపి, రాజేష్, అశోక్‌సింగ్, షారూక్ అరాఫత్ తదితరులు పాల్గొన్నారు.

## శోభనాచలానికి ఘన నివాళి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీలో గల శోభనచలం దశ దిన కర్మకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా శోభనచలం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆ ర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు కైపు ఖగేందర్‌రెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, బాల నాగిరెడ్డి, దుగ్గిరెడ్డి బాలనారాయణరెడ్డి, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, కైపు అంకిరెడ్డి, సందీప్, మహిళలు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లీకేజ్ మరమ్మత్తులు




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని సత్తేరు కుంట లో గత రెండు రోజుల క్రితం ఏర్పడి న మిషన్ భగీరథ పైప్ లీకేజ్ మరమ్మ త్తులు నేడు పూర్తి చేసినట్లు మిషన్ భగీరథ ఏఈ శివాని తెలిపారు. మూడు మండలాలకు నీటి సరఫరాను పునరు ద్ధరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి ఈ హరి శివాని లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. వెంటనే పూర్తి చేయడం పట్ల మూడు మండలాల ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## పొగాకు అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పొగాకు బోర్డు విజిలెన్స్ అధికారులు ఆదివారం వేగవరంలో తనిఖీలు చేసి అక్రమంగా తరలిస్తున్న 12 ఎఫ్‌సివి పొగాకు బేళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని జంగారెడ్డిగూడెం పొగాకు బోర్డు కార్యాలయానికి తరలించారు. అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిఎల్స్ అధికారి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## ముగ్గురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/చింతకాని :** మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన నాటురాయి వెంకట్రావ్ అతని భార్య అనూషలపై పాత కక్షలు దృష్టిలో ఉంచుకుని అదే గ్రామానికి చెందిన నాటురాయి అజయ్, జల్లి వినోద్, జల్లి నానీలు శనివారం రాత్రి చేతితో కొట్టి గాయప ర్చారు.అజయ్ చేతికి ఉన్న కడియంతో వెంకట్రావ్ పై దాడి చేయగా చెవి భాగంలో గాయమైంది. ఈ విషయమై వెంకట్రావ్ ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మం డలం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణమవుతున్న పా మాయిల్ ఫ్యాక్టరి పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ ఆదివారం పరిశీలిం చారు. అనంతరం ఫ్యాక్టరీ కాంట్రా క్టర్, ఇంజనిర్, సంబంధిత అధికా రులతో నిర్మాణానికి సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కల్లూరుగూడెం చుట్టూ ప్రక్కల గ్రామాల వారికీ రోజు వారి పని కల్పించాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్య క్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయ కులు ఇమ్మనేని ప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కలుపు మందు తాగి వృద్ధుడు మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని సిద్ధారం గ్రామానికి చెందిన మోరంపూడి మాధవరావు (68) గ్రామంలో చిన్న బడ్డీ కొట్టు నడుపుకుంటూ అతను అతని భార్య సరోజిని జీవిస్తు న్నారు. మాధవరావు కి గత నెలలో ఆరోగ్యం సరిగా లేకపోవ డంతో హైదరాబాద్‌లో ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేపించారు. ఈ క్రమంలో మాధవరావు అనారోగ్యంతో బాధపడుతూ శని వారం ఆరు గంటల సమయంలో తన ఇంటి వద్ద కలుపు మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన భార్య సరోజినీ చుట్టుపక్కల వారిని తెలిసి అతన్ని సత్తుపల్లి ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స చేయించుచుండగా, ఆదివారం మాధవ రావు మృతిచెందాడు. మాధవ రావు కూతురు గాదే సత్యవాణి ఫిర్యాదు మేరకు ఏస్ఐ ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగ్రహణంపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/కరకగూడెం:** చంద్ర గ్రహణం ఏర్పడుతున్న నేపథ్యంలో అపోహాలు, వాస్తవాలు, శాస్త్రీయ అవగాహనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ డాక్టర్ లింగంపల్లి దయానంద్ ప్రసంగించారు. సదస్సులో వారు మాట్లాడుతూ ఖగోళంలో జరిగే విషయాలు ఎప్ప టికీ తెలుసుకోవాలని ఉత్సుకత తో మనిషిని ఎప్పుడూ కలవర పెడుతూనే ఉంటుంది అన్నారు. అందులో భాగంగానే సంపూర్ణ చంద్ర సూర్యగ్రహణాలు ఏర్పడతాయనే సందర్భంలో అనేక ప్రాంతాలలో వివిధ రూపాలలో మూఢనమ్మకాలు, ప్రజలలో విస్తృతంగా ఏర్పడుతున్నాయి అన్నారు. అక్రమంలోని కీడు, శకునం అనే పేరుతో ప్రజలు తమ ఆదాయాలని ఈ వదంతులకు ఖర్చు పెడుతూ నిజా నిజాలు తెలుసుకోకుండా శాస్త్రీయ అవగాహన లేకుండా మరి మారు మూల ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. సంపూర్ణ చంద్రగ్రహాన్ని ప్రజలందరూ ఖగోళ అద్భుతాలను వీక్షించవచ్చని ఏ రకమైన ప్రమాదాలు లేవని తగిన శాస్త్రీయ అంశాలను జోడిస్తూ విద్యార్థులని చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు తాటి రామ్ చందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాసు అఖిల్, సిఐటియు నాయ కులు కొమరం కాంతారావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు చర్ప సత్యం పాల్గొన్నారు.

# పీటర్, ప్రమీల దంపతులు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం** సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు, ప్రజల మధ్య సోదరభావాన్ని నింపేందుకు ఏసుక్రీస్తు బోధనలు ప్రచారం చేస్తూ తమవంతు కృషిని కొనసాగించిన దివంగతులు కోరి జాన్ పీటర్ జయ ప్రమీలాలు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శమని, నేటి తరం వాటి అడు గు జాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా వన్నందాస్ గడ్డకు చెందిన చర్చీ కమిటీ మాజీ నాయకుడు జానీ పీటర్ సతీమణి చర్చీ స్త్రీలమైత్రి సంఘనాయకురాలు జయప్రమీల ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సందర్శించిన ఆయన పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగన అంతిమయాత్రలో కాఫిన్ మోసి వారికుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని చాటారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టులను పీటర్ కుటుంబం ఆదరించే వారని, ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించేవారన్నారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, ఎస్‌వి రామారావు, తొగరు నరేంద్ర కుమార్, ఆది మల్లయ్య, కడారి మల్లేష్ తదితరులున్నారు.

# చంద్ర గ్రహణంతో జిల్లాలోని ఆలయాలు మూసివేత





**ప్రజాపక్షం/భద్రాచలం :** సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా జిల్లాలోని వివిధ దేవాలయాలను మూసివేశారు. ఈ చంద్రగ్రహణం అరుదైందిగా ఖగోళశాస్త్రవేత్తలు చెబుతున్నారు. గ్రహణాన్ని పురస్కరించుకుని భద్రాచలం రామాలయంతో పాటు పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయం, కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్, అన్నపురెడ్డిపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు జిలాల్లోని అన్ని అలయాలను అర్చకులు పూజల అనంతరం మూసివేశారు. ఆదివారం రాత్రి 8.58 గం.లకు ప్రారంభమయ్యే ఈ గ్రహణం (బ్లడ్‌మూన్ 11 గం. నుండి 12.22 గం. వరకు సంపూర్ణ గ్రహంగా రూపాంతరం చెందుతుంది. అదే విధంగా రాత్రి 2.25 గం.లకు వీడిపోతుంది. అర్ధరాత్రి తర్వాత వీడుతుండటంతో సోమవారం ఉదయం అలయాలను తెరిచి సంప్రోక్షణ చేసి యధావిధిగా పూజాధికార్యక్రమాలు నిర్వహించనున్నారు. గ్రహణం సమయంలో చంద్రుడు గాఢ ఎరుపురంగులోనికి మారి కనువిందు చేయనున్నాడు. సూర్యునికి, చంద్రునికి సరిగ్గా మధ్యలోనికి భూమి రావడంతో చంద్రునిపై పడే సూర్యకిరణాలు భూ వాతావరణం లోనే పరిక్షేపణం చెందడం,భూమి అంచుల నుండి ఎరుపురంగు కాంతి చంద్రునిపై ప్రసరించడంతో ఎరుపురంగులోకి మారుతాడు.

# గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి




**ప్రజాపక్షం/దమ్మపేటః** మతతత్వ రాజకీయలకు వ్యతిరేకంగా, తాను నమ్మిన కమ్యూనిజం సిద్దంతం కోసం నిలబడ్డ గ్రేట్ లీడర్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ ఆదివారం యలమంద అధ్యక్ష తన నాచారం లోజరిగింది. ఈ సందర్బంగా అర్జున్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి సుఖ ప్రదమైన జీవితం గడపడానికి ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకొని ప్రజల కోసం త్యాగాల బాటన నడవాలని ఎర్ర జెండా చేతపట్టారు అని అన్నారు. ఏచూరి తనను ఒక వ్యక్తి గా ఎప్పుడు బావించుకోలేదని, ఒక పెద్ద ఉద్యమం లో తానోక బాగంగా వ్యవహరించడం తన రాజకీయ నిబద్ధత కు నిదర్శనం అని అన్నారు. ఏచూరి పార్టీ లో నిర్వహించిన బాత్యతలకు మించి విస్తారమైన కృషి చేశారు అని, రాజకీయలుకు అతీతంగా అందరు గౌరవించబడ్డ గొప్ప నాయుకుల్లో ఏచూరి ఒకరని, ప్రజా సమస్యలు పరిష్కరించే కృషి లో ఏచూరి వారసత్వం కొనసాగించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు దొడ్డా లక్ష్మి నారాయణ, పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ఎండ్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, చెన్నకేశవులు, మురహరి రఘు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి లోయలో పడ్డ ఇసుక ట్రాక్టర్

**అక్కడికక్కడే మృతి చెందిన డ్రైవర్**






**ప్రజాపక్షం/గుండాల :** గుండాల మండల కేంద్రానికి సమీపంలో గల కిన్నెరసాని వాగునుండి ఇసుక తోలుతున్న ఓ ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు దిగి లోయలో పడి ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎస్‌కె పాష(64) ఇసుక తీసుకువచ్చేందుకు కిన్నెరసానివాగుకు ట్రాక్టర్ డ్రైవర్‌గా వెల్లాడు,వాగునుండి ఇసుక లోడ్‌చేసుకొని వచ్చే క్రమంలో సాయనపల్లిగుండాల మార్గ మధ్యలో దేవర చింత చెట్టు వద్ద రోడ్డు పక్కనున్న లోయలోకి దూసుకెల్లింది. ట్రాక్టర్ బ్రేక్ లాక్ ఊడిపోవడంతో గుంతలో పడిపోవడంతో డ్రైవర్ పాష చెట్టుకొమ్మల మధ్య పడిపోగ ఇసుక పైనపడి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందుకు తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

**ఇసుక రవాణాపై అధికారుల నియంత్రణ ఏదీ..?**

కిన్నెర సాని వాగునుండి ఇసుక ఇష్టా రాజ్యంగా, సమయపాలన లేకుండా అధికారుల పర్యవేక్షన లేకుండా తరలిస్తుండటంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు ఇసుక రవాణపై తగుచర్యలు తీపుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంద, ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుడ చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఐటిడిఎ ఇఇగా సత్యానందం



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సిహెచ్ సత్యానందం పదవీ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నల్గొండ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో డిఇగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి కల్పించి ఐటిడిఎ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. డిఇ హరీష్ నుండి సత్యానందం పూర్తి బాధ్యతలు తీసుకున్నారు.

# భూ సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని వివిధ భూ సమస్యలపై రెవెన్యూ డివిజన్ల వారీగా ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం రెవెన్యూ డివిజన్‌కు చెందిన ప్రజలు కొత్తగూడెం ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగే ప్రత్యేక ప్రజావాణిల్లో తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.

**ఐడిఓసిలో...**

పాల్వంచలోని ఐడిఓసి కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహించనున్నారు. జిల్లాలోని వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారి లిఖితపూర్వకంగా ఉన్న దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించాలని, అధికారులంతా సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు నేషనల్ బిల్డర్ అవార్డ్



**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ నేషనల్ బిల్డర్ అవార్డ్ అందుకొన్నారు. కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం టీచర్స్ డే అవార్డుల ప్రధానోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ పద్మకు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్‌వి రామ్ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. విద్యా,బోధనా రంగాలలో చేసిన విశేష కృషికి గుర్తింపు దక్కింది. ఈ సంధర్భంగా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ పద్మ గత 25 సంవత్సరాల అనుభవం కలిగిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు.బిఎస్‌సి డిగ్రీలో కాకతీయ యూనివర్సిటిలో 2వ, ర్యాంకు, తిరుపతిలో గల శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో బంగారు పతకం, మధురై కామరాజ్ యూనివర్సిటీలో ఎంఫిల్, గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో పిహెచ్‌డి పూర్తి చేశారు. అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో 22, జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో గణిత శాస్త్రంలో 13 పరిశోధనలు చేశారని,6 వర్క్‌షాపుల్లో పాల్గొని లైన్స్‌క్లబ్ వారిచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, భద్రాచలంలోని రామానుజం సొసైటీ చే రామానుజం అవార్డు అందుకొన్నారని చెప్పారు. బోధనా వృత్తిలో ఆమె చేసిన సేవలుం పరిశోధనా రంగంలో సాధించిన విజయాల పట్ల ఆమెను అవార్డుకు ఎంపిక చేశామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు దేవసాని రమేష్, కామేశ్వరరావు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, పారెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అఖిలపక్ష సమావేశం

**ప్రజాపక్షం/మణుగూరుః** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే ఎం.పి.పి, జెడ్.పి.పి ఎన్నికలు 2025లో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాల ముసాయిదాపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించుటకై సోమవారం (నేడు) ఉదయం 11:00 గంటలకు మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరై తమ విలువైన సూచనలు అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేడు ఉచిత నేత్ర శిబిరం

**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని పాత ఎల్‌ఐసి కార్యాలయం ఎదురుగా ఉన్న ఆల్ ఫెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో నేడు ఉచిత నేత్ర శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్‌కు చెందిన మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులచే ఈ వైద్య శిబిరం జరుగుతుందని, శస్త్రచికిత్సలు అవసరం ఉన్న వారిని అదే రోజు వరంగల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ నిర్వహించిన అనంతరం భద్రాచలంలో దింపుతారని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పని సరిగా హెల్త్ కార్డు, రేషన్ కార్డు తీసుకురావాలని, విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసులు, జర్నలిస్టులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కారుణ్య నియామకాలకు ముఖాముఖిలు



**ప్రజాపక్షం/ఇల్లెందు:** సింగరేణి పరిధిలో కారుణ్య నియామకాలకై మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు ఏరియా జీ.ఎం.కృష్ణయ్య ఆదేశాల మేరకు డీజీఎం(పర్సనల్) అజ్మీర, జేకేఓసీ పీ.ఓ. శ్రీకృష్ణ మోహన్ ఆదివారం సాక్షుల సమక్షంలో ముఖాముఖిలు నిర్వహించారు. అనంతరం వైద్యపరీక్షలకు పంపిన పిదప నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారులు అజయ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరచూ ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్‌పై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పదిలక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు అవుతుందని, 31జిల్లాల్లో 20లక్షల ఎకరాలు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల వాతావరణం ఉన్నట్లు తెలిపారు. ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలిపారు. సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీని త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. పామాయిల్ గెలలు టన్ను రూ.25వేలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి స్వయంగా కలిసి వివరించినట్లు తెలిపారు. ఆత్మ గౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉంటుందని, ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ దేశానికే హబ్ మారనుందని అన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలు సాగు రైతులకు అదనపు ఆదాయం వస్తుందని, రైతులు ఆదిశగా అంతర పంటలను వేయాలని సూచించారు. ఆయిల్ ఫెడ్‌తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫ్లైనరీ ఫ్యాక్టరీలు ఏర్పాటుతో ఆయిల్‌పామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్మరంలో వ్యవసాయశాఖ జిల్లా, మండల అధికారులు, ఇతర శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిస్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కల్లెం పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు, యుటిఎఫ్ నేత జియావుద్దీన్ మృతి





**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఎం సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, యుటిఎఫ్ రాష్ట్ర నేత జియావుద్దీన్ (76) శనివారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతిచెందారు. సుదీర్ఘ కాలం యుటిఎఫ్ ఉద్యమాలలో పనిచేసిన జియావుద్దీన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారిగా పనిచేశారు. ఖమ్మంజిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులుగా, సిపిఎం నాయకునిగా పనిచేసిన జియావుద్దీన్ నిరంతరం ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వామపక్ష భావజాల వ్యాప్తికి కృషి చేశారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో జన్మించిన జియావుద్దీన్‌కు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు జావిద్ నవ తెలంగాణ దినపత్రిక రీజినల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. జియావుద్దీన్ మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం సిపిఎం కార్యాలయానికి తరలించి అక్కడే సంతాప సభ నిర్వహించారు. పలువురు వామపక్షాల నేతలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జియావుద్దీన్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జియావుద్దన్ మృతిపట్ల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రఘురాంరెడ్డి, సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం తదితరులు సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, మాజీ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిఐటియు నాయకులు సాయిబాబు, యుటిఎఫ్ నాయకులు చావా రవి, వెంకట్, దుర్గా భవాని, ఏసిపి ఫణీంద్ర, సోమయ్య, బత్తుల హైమావతి, చింతలచెరువు కోటేశ్వరరావు, నవ తెలంగాణ జనరల్ మేనేజర్ ప్రభాకర్, సుబ్బారావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# వినాయక నిమజ్జనంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో వైరా ఆర్యవైశ్య వాసవి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహ నిమజ్జనం శోభయాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ గణనాధుని దర్శించుకున్న అనంతరం వచ్చే కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ అంగరంగ వైభోగంగా శోభయాత్ర కార్యక్రమంలో గణనాధుని నిమజ్జన కార్యక్రమంలో పాల్పంచుకోవడం నాకు చాలా ఆనందాన్ని కలిగించిందని పెద్ద ఎత్తున ఆర్యవైశ్య వాసవి యూత్ నాకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్పంచుకునే అవకాశాన్ని నాకు కల్పించిన ఆర్యవైశ్య వాసవి యూత్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా గణేష్ ఆశీర్వాదాలు మీకు నిండుగా ఉండాలి. మనస్ఫూర్తిగా కోరుకుంటూ అదేవిధంగా మహిళతో, నవరాత్రులు నిత్యం గణపతి పూజ అందుకున్న లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఐవి.నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, కొప్పురావూరి శబరినాథ్, దార్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, మిట్టపల్లి శ్రీనివాసరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పెన్షనర్ల సంఘ జిల్లా సమావేశం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా సమితి సర్వసభ్య సమావేశం ఈనెల తొమ్మిదిన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య , రాయల రవికుమార్ లు తెలిపారు. పెన్షనర్ల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం కృషి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో పరిశ పుల్లయ్య, రవికుమార్ లు మాట్లాడుతూ ఖమ్మంజిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో జరుగుతుందని ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యలపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు వారు తెలిపారు. పెన్షనర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణిని సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.పెన్షనర్ల సమస్యలకు తక్షణం పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆందోళన బాట తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు బి. కృష్ణకుమారి, పెద్దమాళ్ల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పి. వీరభద్రరావు, ప్రసాద రావు, బెల్లం రాధాకృష్ణ, కె. శ్రీనివాసరావు, యుగంధర్, ఎం. మల్లికార్జునరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ రద్దు ఎప్పుడో..?



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో ని 5వ వార్డులో ఉన్న సర్వే నెంబర్ 98లో గుట్ట ప్రక్కన ఉన్న 275.5 గజాల భూమిని 407.5 గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న శీలం సాయి ప్రియాంక పేరు మీద ఉన్న ప్రభుత్వం భూఏమి రిజిస్ట్రేషన్ రద్దు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని రిజిస్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు వైరా సబ్ రిజిస్టర్ ఆఫీస్‌కి రిజిస్ట్రేషన్ రద్దుకు సంబంధించిన వివరాలను అందించిన వెంటనే 98 సర్వే నెంబర్‌లో ఉన్న తప్పుడు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని వారు చెబుతున్నారు. అయితే 98 రిజిస్ట్రేషన్‌కి సంబంధించి సోమవారం నాడు కీలక పరిణామాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ నెంబర్‌లో సుమారు 41 మంది ప్రభుత్వ భూమిని వివిధ తప్పుడు మార్గాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయాన్ని రెవెన్యూ అధికారులు ధృవీకరించారు. అయితే రిజిస్టర్ ఆఫీస్ కార్యాలయాన్ని ఎన్ని రిజిస్ట్రేషన్‌లకు రద్దుకు సంబంధించి సిఫార్సు చేయనున్నారు అనేది తెలియాల్సి ఉంది. శీలం సాయి ప్రియాంక పేరు మీద ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేసేందుకు పూర్తిస్థాయిలో సిద్ధమైనట్లు తెలుస్తుంది.

# అశ్వారావుపేట సమితి యూనిట్ ఎన్నిక



**ప్రజాపక్షం/ములకలపల్లి:** అశ్వారావుపేట సమితి యూనిట్ ఎన్నిక జిల్లా అధ్యక్షులు పులి కంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశం మంది రంలో ఆదివారం నిర్వహించారు. సమితి అధ్యక్షు లుగా సయ్యద్ జిలాని, అసోసియేట్ అధ్యక్షులుగా గడ్డం నాగేశ్వరరావు, కార్యదర్శిగా కాథోజు సైదాచారి, కోశాధికారిగా ఊకే అలివేలు, ఉపాధ్యక్షులుగా దాసరి దేవేందర్, సహాయ కార్య దర్శిగా జీ గీతాంజలి, కోఆప్షన సభ్యులు 1,2గా ఎస్‌డి బికారి, ఎస్‌కే యాకూబ్ పాషా, గౌరవ అధ్యక్షులుగా నారం వెంకటప్పయ్య,ఉపాధ్యక్షులు(మహిళ)గావర్సా సుజాతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆరెగూడెం పాఠశాలకు అవార్డుల పంట

## -వివిధ విభాగాలలో ఆరు అవార్డులు పొందిన టీచర్లు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అవార్డుల పంట పండింది. ఒకటి.. కాదు రెండు కాదు ఏకంగా ఆరు అవార్డులను అందుకున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో వివిధ కేటగిరిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 66 మంది ని చేర్పించి, నమోదు లో అత్యధిక మార్కులతో అవార్డు ను సొంతం చేసుకున్నారు. అదే విధంగా పదో తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించిన విభాగం, మరియు తెలుగు లో 80 శాతం అత్యధికంగా, మార్కులు సాధించిన విభాగంలో, ఇంగ్లీషు లో 75 శాతం మార్కులు "సాధించిన విభాగంలో. అదే విధంగా బడి బాగు కోసం విద్యార్థుల కుప్రత్యేక ఆటో సౌకర్యం, మరియు ట్యూటర్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఒకే పాఠశాల కు ఆరు అవార్డులను సొంతం చేసుకోవటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా చలమయ్య



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా పసుపులేటి వెంకట చలమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల ఆటో ట్రాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా వెన్నపూసల సీతారాములు, అధ్యక్షుడు గా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యాక్షుడు గా సీహెచ్.గోపి, ప్రధాన కార్యదర్శి గా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారి గా మామిడి ఉపేందర్, ప్రచార కార్యదర్శి గా జాలారి, కార్యవర్గ సభ్యులు గా వెంకన్న. మామిడి లవన్ సైదులు, నాగరాజు, రాము లను ఏకగీ్రవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం పలు తీర్మానాలను అమోదించింది. ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.